క్లుప్తంగా

ఉద్యోగ విరమణ సహజం



వెంకటయ్యను సన్మానిస్తున్న డీసీసీబీ డైరెక్టర్ అప్పిరెడ్డి, తదితరులు

నేరేడుచర్ల : ఉద్యోగులకు విరమణ సహజమని, ఎక్కడ పనిచేసినా మంచి గుర్తింపు తెచ్చుకోవాలని డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి అన్నారు. నేరేడుచర్ల పీఏసీఎస్ అటెండర్ కొదమగుండ్ల వెంకటయ్య ఉద్యోగ వీరమణ పొందిన సందర్భంగా గురువారం పాలక మండలి సభ్యులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత నగేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, రాంరెడ్డి, రామకృష్ణారెడ్డి, శంకరాచారి, శేఖర్‌రెడ్డి, పద్మ, సత్యనారాయణరెడ్డి, జయమ్మ, వెంకట్‌రెడ్డి, బిక్యా, కార్యదర్శి శ్రీను, సిబ్బంది రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా మధుసూదన్



గరిడేపల్లి : యూత్ కాంగ్రెస్ హుజూర్‌నగర్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా గరిడేపల్లి మండలంలోని మర్రికుంట గ్రామానికి చెందిన కర్లం మధుసూదన్ ఎన్నికయ్యారు. యూత్ కాంగ్రెస్ పదవికి నిర్వహించిన ఎన్నికల్లో మధుసూదన్ అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

బోగస్ ఓట్లు నమోదు కాకుండా చూడాలని వినతి

గరిడేపల్లి : నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితాలో బోగస్ ఓట్లు నమోదు కాకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి బాల సైదిరెడ్డి కోరారు. ఈమేరకు గురువారం గరిడేపల్లి తహసీల్దార్ కవితకు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు కిషోర్‌బాబు, సంఘం సీనియర్ నాయకులు రవీందర్, జానివిఎయా తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ అభివృద్ధికి నిరంతరం కృషి

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : పీఏసీఎస్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని దొండపాడు పీఏసీఎస్ చైర్మన్ కలగొట్ల కోటిరెడ్డి అన్నారు. గురువారం ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా చింతలపాలెం మండల దొండపాడు పీఏసీఎస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో డైరెక్టర్లు పోటు మల్లయ్య, మల్లెల వెంకటరెడ్డి, అమరారపు కృష్ణమ్మ, మెట్టు నారాయణమ్మ, సారెడ్డి లక్ష్మీనరసింహారెడ్డి, ముత్యం నాగ గోపి, మాజీ చైర్మన్లు నరాల కొండారెడ్డి, కలగొట్ల రాంరెడ్డి, పంట చిన్నకోటిరెడ్డి, నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

150 కేసుల్లో నిందితులకు రూ.2.11 లక్షల జరిమానా

హుజూర్‌నగర్ : నియోజకవర్గ వ్యాప్తంగా 150 కేసుల్లో నిందితులకు రూ.2.11 లక్షల జరిమానాలు విధిస్తూ హుజూర్‌నగర్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ గురువారం తీర్పు వెలువరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, రోడ్డు ప్రమాదాలకు కారకులు కావడం, జూదం ఆడడం, వీధి, వాడకట్టు ఘర్షణలు, తదితర నేరాలకు సంబంధించి కేసులలో ఉన్న వారిని పోలీసులు కోర్టులో హాజరుపర్చారు. నిందితులు జూనియర్ సివిల్ జడ్జి ఎదుట తమ నేరాలను అంగీకరించి క్షమించమని కోరడంతో న్యాయమూర్తి నిందితులకు రూ 2.11 లక్షల జరిమానాలు విధించారు. ఆ పైకాన్ని ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని న్యాయమూర్తి పేర్కొన్నారు.

తాటి చెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి గాయాలు



గాయపడిన శంకర్

నడిగూడెం : మండలంలోని కరివిరాలలో గురువారం తాటి చెట్టు పైనుంచి కింద పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బెల్లంకొండ శంకర్ రోజు మాదిరిగానే కల్లు తీయడం కోసం గ్రామంలోని తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు మోకు జారి కింద పడ్డాడు. దీంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. పరిస్థితి విషమంగా ఉండడంతో 108 వాహనంలో చికిత్స కోసం సూర్యాపేట ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.

ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక

గరిడేపల్లి : గరిడేపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా కొండ సైదులు, ప్రధాన కార్యదర్శిగా యల్లావుల వెంకటేష్ ఎన్నికయ్యారు. గురువారం మండల కేంద్రంలో అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ రిపోర్టర్లు ముచ్చర్ల గోపాలకృష్ణ, మేకపోతుల వెంకటేశ్వర్లు, కొలిపాక జగదీష్, రిపోర్టర్లు పాల్గొన్నారు.

అధ్వానంగా చెరువుల కట్టలు

- దారికి ఇరువైపులా దట్టంగా పెరిగిన కంపచెట్లు
- పలుచోట్ల గుంతలమయం
- రైతుల రాకపోకలకు ఇబ్బందులు
- గ్రామాల్లో డొంకదారులు ఆక్రమణ



నడిగూడెంలోని సారంగేశ్వరస్వామి చెరువు కట్టపై ఇరువైపులా పెరిగిన కంపచెట్లు



రామాపురంలో చెరువు కట్టపై ఇలా..

నడిగూడెం : మండల కేంద్రంతో పాటు రామాపురం, ఎకలాస్‌ఖాన్‌పేట, తెల్లబెల్లి, రత్నవరం, చాకిరాల, శ్రీరంగాపురం, సిరిపురం, నారాయణపురం, కాగితరామచంద్రాపురం, చెన్నకేశ్వాపురం, కరివిరాల, బృందావనపురం గ్రామాల పరిధిలో చెరువుల కట్టలు అధ్వానంగా మారాయి. కట్టలకు ఇరువైపులా కంపచెట్లు దట్టంగా పెరిగాయి. కట్టలపై లోతైన గుంతలు ఏర్పడ్డాయి. దీంతో రాకపోకలకు రైతులు ఇబ్బంది పడుతున్నారు. చెరువుల కట్టలు బలహీనంగా మారడంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లక్షల రూపాయల వ్యయంతో 2015, 16లో గత ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకం ద్వారా మండల వ్యాప్తంగా గల 15 చెరువులు, ఊర కుంటలలో పూడికతో పాటు, కట్టల మరమ్మతుల పనులు చేపట్టింది. కానీ ప్రస్తుతం కట్టలు యథాస్థితికి వచ్చాయని రైతులు అంటున్నారు.

ఆనవాళ్లు కోల్పోతున్న డొంక దారులు..

మండల కేంద్రంతో పాటు బృందావనపురం, వేణుగోపాలపురం, చెన్నకేశ్వాపురం, కరివిరాల, కాగిత రామచంద్రాపురం, నారాయణపురం, శ్రీరంగాపురం, రామాపురం తదితర గ్రామాల పరిధిలోని డొంకలు ఆక్రమణకు గురై ఆనవాళ్లు కోల్పోతున్నాయి. ఒకప్పుడు 15 నుంచి 20 అడుగుల వెడల్పులో ఉన్న డొంకలు నేడు ఐదు అడుగులకు చేరాయి. అప్పట్లో ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు తిరిగే ఈ డొంకలలో నేడు అవి తిరగలేని పరిస్థితి నెలకొంది. పలు గ్రామాల్లోని డొంకలు ఇరువైపులా ఆక్రమణకు గురవ్వడంతో రైతుల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. సంబంధిత అధికారులు స్పందించి కాల్వ కట్టలకు, డొంకలకు మరమ్మతులు చేసి, రాకపోకలకు ఆటంకం లేకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

రాకపోకలకు ఇబ్బందిగా ఉంది



మా గ్రామం నుంచి సాగర్ ఎడమ కాల్వ కట్టకు వెళ్లే రహదారి వెంట ఉన్న చెరువు కట్ట అధ్వానంగా మారింది. కట్టకు ఇరువైపులా కంప చెట్లు పెరిగాయి. చెరువు కట్టపై లోతైన గుంతలు ఏర్పడ్డాయి. దీంతో రాకపోకలకు ఇబ్బందికరంగా ఉంది. ప్రమాదాలకు నిలయంగా మారింది. – మెండె రామారావు, రైతు, రామాపురం

అధికారులు స్పందించాలి



శ్రీరంగాపురం నుంచి చాకిరాలకు వెళ్లే చెరువు కట్ట రహదారి పూర్తిగా దెబ్బతిన్నది. లోతైన గుంతలు ఏర్పడ్డాయి. అలాగే శ్రీరంగాపురం చెరువు కట్టకు ఇరువైపులా కంప చెట్లు పెరిగాయి. దీంతో ద్విచక్రవాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలి. – కందుకూరు వీరబాబు, రైతు, శ్రీరంగాపురం

ఆధ్యాత్మికతతో సమస్యలు అధిగమించొచ్చు



మాట్లాడుతున్న రాజయోగి మంజునాథ్

కోదాడ : ఓల్డ్ ఏజ్ అనేది గోల్డ్ ఏజ్ లాంటిదని, ఈ వయస్సులో వచ్చే సమస్యలను ఆధ్యాత్మికతతో అధిగమించవచ్చని రాజయోగి బీకే. మంజునాథ్ అన్నారు. గురువారం కోదాడలోని బ్రహ్మకుమారీస్ ఆధ్యాత్మిక కేంద్రంలో జరిగిన వయోవృద్ధుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వృద్ధాప్యంలో వచ్చే సమస్యల గురించి నెగిటీవ్‌గా ఆలోచించవద్దని కోరారు. మానవీయ విలువలకు ప్రాధాన్యం ఇవ్వాలని, తోటివారి పట్ల దయ, ప్రేమ గుణాలు కలిగి ఉండాలని, తద్వారా మానసిక ఆరోగ్యం, శారీరక ఆరోగ్యం సక్రమంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వృద్ధులు, బ్రహ్మకుమారీలు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ నాయకులకు సన్మానం



యువజన కాంగ్రెస్ నాయకులను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్ సంపత్ రెడ్డి, కౌన్సిలర్లు

హుజూర్‌నగర్ : నూతనంగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి అన్నారు. నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కుక్కడపు మహేష్, ప్రధాన కార్యదర్శి సుంకరి శ్రవణ్‌కుమార్, అసెంబ్లీ కార్యదర్శి పిల్లి శివశంకర్, పట్టణ అధ్యక్షుడు రెడపంగు రాము, మఠంపల్లి, చింతలపాలెం, గరిడేపల్లి మండలాల యూత్ అధ్యక్షులు మలోతు ప్రేమ్‌కుమార్, కోడిమేల లక్ష్మయ్య, నకరికంటి సతీష్‌ను గురువారం హుజూర్‌నగర్‌లో కౌన్సిలర్లు సరిత వీరారెడ్డి, గంగరాజు, సులువ చంద్రశేఖర్‌తో కలిసి ఆయన శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దగ్గుపాటి బాబురావు, నందిగామ శ్రీను, గొట్టిముక్కల రాములు, కస్తాల రవీందర్, పార సాయినాయుడు, దగ్గుపాటి రమేష్, గుంజ గౌతం, దశరథ్, కోలపూడి కమలాకర్, వినోద్, అరుణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే కేసులా ?

నేరేడుచర్ల : రాష్ట్రంలో కొనసాగుతున్న అసమర్థత పాలనపై ప్రశ్నిస్తే కేసులు పెట్టి జైలుకు పంపుతారా అని నేరేడుచర్ల బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురువారం నేరేడుచర్లలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఈ కేసులు కొత్తమే కాదని, ఉద్యమం సమయంలో అనేక పోరాటాలు చేసిన ఘన చరిత్ర ఉందన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని కేసు పెట్టేందుకు వెళ్లిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై అక్రమ కేసులను నమోదు చేశారని, కౌశిక్‌రెడ్డిని పరామర్శించేందుకు వెళ్లిన మాజీ మంత్రులు తన్నీరు హరీష్‌రావు, జగదీశ్‌రెడ్డి, బీఆర్ఎస్ నేత రాకేష్‌రెడ్డిను అక్రమంగా అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, నాయకులు చిత్తలూరి సైదులు, సుందరయ్య, రాపోలు నవీన్‌కుమార్, పిచ్చిరెడ్డి, హుస్సేన్, శ్రీను నాయక్, రాములు, సతీష్ తదితరులు ఉన్నారు.

అక్రమ అరెస్టుపై ఖండన

హుజూర్‌నగర్ : తెలంగాణలో జరుగుతున్న అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రశ్నించే గొంతులను నొక్కడానికి ప్రభుత్వం అక్రమ కేసులను నమోదు చేస్తోందని ఆరోపించారు. తమ పార్టీ ఎమ్మెల్యేలను కలవడానికి పోతే పోలీసులు అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు.

ప్రశ్నించే గొంతుల అరెస్టు దుర్మార్గం

హుజూర్‌నగర్‌రూరల్ : ప్రశ్నించే గొంతులను అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని తాజా మాజీ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అమరవరంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న మాజీ మంత్రులు హరీష్‌రావు, జగదీష్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్ నబీ, పత్తిపాటి నాగరాజు, గుజ్జుల అంజిరెడ్డి, వెంకటేశ్వర్లు, చిన్న లింగారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆహార భద్రత కమిటీలు ఏర్పాటు చేయాలి



ఎస్సీ బాలుర వసతి గృహంలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న తహసీల్దార్, ఎంపీడీఓ

మునగాల : వసతి గృహాల్లో ఆహార భద్రత కమిటీలు ఏర్పాటు చేయాలని తహసీల్దార్ వి.ఆంజనేయులు, ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్ కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం మునగాల మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని వారు సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో నిల్వ ఉన్న సరుకులు, కూరగాయలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. స్కూల్ హెడ్ లేదా వార్డెన్ విధిగా భోజనాన్ని పరిశీలించిన తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలని ఆదేశించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. వసతి గృహంలో బాత్‌రూమ్‌లు, టాయిలెట్స్ ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. తదనంతరం విద్యార్థులతో కలిసి వారు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వసతిగృహం వార్డెన్ భాస్కర్, మండల ఆర్ఐ ఎస్.రామారావు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో ముగిసిన అన్నదానం

మునగాల : మండల కేంద్రం శివారులోని శ్రీహరిహరసుత అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప మాలధారులకు 41 రోజుల పాటు కొనసాగిన అన్నదాన కార్యక్రమం గురువారం ముగిసింది. గురువారం అన్నదానానికి మునగాలకు చెందిన పూజిత బేకరి యజమాని తండు నాగరాజు, రాధిక టెక్స్‌టైల్స్ యాజమాన్యం సహకరించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ తడకమళ్ల శ్రీనివాసాచారి గురుస్వామి తెలిపారు. 41 రోజుల పాటు సుమారు 7వేల మంది మాలధారులకు అన్నదానం చేసినట్లు పేర్కొన్నారు. అన్నదానానికి సహకరించిన దాతలు, గ్రామపెద్దలు, గురుస్వాములు, మాలధారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సినీ నటుడు అల్లు అర్జున్‌ను అరెస్టు చేయాలి

మఠంపల్లి : హైదరాబాద్‌లోని ఓ సినిమా థియేటర్‌లో పుష్ప- 2 సినిమా ప్రీమియర్ షోలో జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ చనిపోవడంతో పాటు తన కుమారుడు చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడని, అందుకు కారణమైన అల్లు అర్జున్‌ను వెంటనే అరెస్టు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చందర్‌రావు డిమాండ్ చేశారు. గురువారం ఆయన మఠంపల్లిలో విలేకరులతో మాట్లాడారు. ప్రీమియర్ షోకు అల్లు అర్జున్ రావడం మూలంగానే ఈ సంఘటన జరిగిందని ఆరోపించారు. రేవతి కుటుంబాన్ని ఆదుకోవాలని లేకుంటే పుష్ప–2 సినిమాను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు.

సమ్మె నోటీస్ అందజేత

మోతె : సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ) ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని సీఆర్‌పీల సంఘం జిల్లా అధ్యక్షుడు కాంపాటి శ్రీను కోరారు. గురువారం మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి కె.గోపాల్‌రావుకు సమ్మె నోటీస్ అందజేశారు. సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 6, 7, 9 తేదీల్లో ఎమ్మార్సీల ఎదుట సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు నిరసన ప్రదర్శన, 10వ తేదీ నుంచి జిల్లా కలెక్టరేట్ల ముందు నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మోతె మండల సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు నవీన్, లింగరాజు, రవికుమార్, శ్రీదేవి, రవిందర్, స్వప్న, లింగయ్య, వెంకటరమణ, కొండలు పాల్గొన్నారు.

ఫీజు బకాయిలు విడుదల చేయాలి

మునగాల : విద్యార్థుల ఫీజు బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్ కోరారు. గురువారం మునగాలలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలోని వసతి గృహాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రూ.4.500 కోట్ల ఫీజు బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, దీంతో విద్యార్థులు పైచదువుల నిమిత్తం సర్టిఫికెట్ల కోసం కళాశాల యాజమాన్యాల వద్దకు వెళితే ఫీజు రీయింబర్స్‌మెంట్ రాలేదని డబ్బులు చెల్లించి తీసుకోవాలని మొండికేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

వైభవంగా ఇరుముడి వేడుక



ఇరుముడి ధరించి శబరికి వెళ్తున్న మాలధారులు

మునగాల : మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర హనుమాన్ ఆలయంలో గురువారం అయ్యప్ప మాలధారుల ఇరుముడి మహోత్సవం వైభవంగా జరిగింది. శ్రీహరిహరసుత అయ్యప్ప ఆలయ చైర్మన్ తడకమళ్ల శ్రీనివాసాచారి గురుస్వామి మాలధారులకు ఇరుముడి కట్టారు. పెంటకొట్టు సురేష్ నారికేళి స్వామి ఆధ్వర్యంలో 30 మంది మాలధారులు ఇరుముడి ధరించి శబరిమల యాత్రకు బయలుదేరి వెళ్లారు. మాలధారుల కుటుంబసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

మునగాల : సైబర్ నేరాల పట్ల విద్యార్థులు, యువత అప్రమత్తంగా ఉండాలని మునగాల ఎస్ఐ బి.ప్రవీణ్‌కుమార్ కోరారు. గురువారం మండలంలోని ఆకుపాముల శివారులో గల బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులు, యువత ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని కానీ సైబర్ మోసాలకు గురికావద్దని సూచించారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని, వేధింపులకు 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫొటోలను డీపీలుగా పెట్టుకోవద్దని కోరారు. అనంతరం పోలీస్ కళాబృందం సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శోభారాణి, వైస్ ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ, వార్డెన్ నరేష్, కళాబృందం ఇన్‌చార్జ్ ఎల్లయ్య, సభ్యులు గోపయ్య, గురులింగం, కృష్ణ, చారి, నాగార్జున, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ



పడిపూజలో పాల్గొన్న అయ్యప్ప మాలధారులు

మోతె : మండలంలోని సిరికొండ గ్రామంలో గురువారం అయ్యప్ప మాలధారుల పడి పూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు నర్సిరెడ్డి, కళింగరెడ్డి, గోవింద గురుస్వామి, శ్రీను, వెంకన్న పాల్గొన్నారు.

మహిళలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి



మఠంపల్లి : మాట్లాడుతున్న వెంకటచంద్ర

మఠంపల్లి : సమాజంలో మహిళలపై రోజురోజుకు దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని, మహిళలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ల వెంకటచంద్ర అన్నారు. అంతర్జాతీయ హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో నిర్వహించిన సెమినార్‌లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దురదృష్టవశాత్తు మహిళలకు భద్రతలేని దేశంగా ప్రపంచ జాబితాలో భారతదేశం చేరుకుంటుందని మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకురాళ్లు సౌజన్య, దివ్య, విద్యార్థులు నందిని, నాగేశ్వరి, రమాదేవి, త్రివేణి, అఖిల, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై దాడులు అరికట్టడంలో విఫలం

గరిడేపల్లి : మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు సుందరి రమాదేవి అన్నారు. గురువారం మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో ఇందిరాల త్రివేణి, సుశీల, భూతం సరిత, జుట్టుకొండ లక్ష్మమ్మ, ఆవుల సరోజన, ఆవుల నాగమణి, స్వాతి, ఉష, వీరమ్మ, వెంకమ్మ, సైదమ్మ, నాగమ్మ, అనూష, అరుణ, విజయ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నాయకుల త్యాగం వెలకట్టలేనిది



మృతుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

హుజూర్‌నగర్ : సీపీఐ నాయకుల త్యాగం వెలకట్టలేనిదని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోటు ప్రసాద్ మరణం పట్ల గురువారం హుజూర్‌నగర్‌లోని సీపీఐ కార్యాలయంలో సంతాపం తెలిపి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, నాయకులు యల్లావుల రమేష్, మండవ వెంకటేశ్వర్లు, అనసూర్యమ్మ, ఇందిరాల వెంకటేశ్వర్లు, మామిడి వెంకయ్య, జడ వెంకన్న, జక్కుల రమేష్, చెనగాని సైదులు, మామిడి నరసయ్య, కుడితొట్టి స్వామి తదితరులు పాల్గొన్నారు.

భూమిని ఆరోగ్యంగా ఉంచుకోవాలి



మునగాల : రైతులకు మట్టి నమూనాల సేకరణపై అవగాహన కల్పిస్తున్న ఏడీఏ ఎల్లయ్య



హుజూర్‌నగర్ : చింతలపాలెంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీఏ రవి

మునగాల : రైతులు భూమిని ఆరోగ్యంగా ఉంచుకోవాలని కోదాడ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకుడు డి.ఎల్లయ్య రైతులకు సూచించారు. ప్రపంచ నేల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండలంలోని రేపాలలో గల రైతు వేదికలో రైతులకు ఆరోగ్యంతమైన నేల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రసాయన ఎరువులు, పురుగు మందులు అధిక మోతాదులో వాడడం వలన భూమికి జరిగే నష్టాల గురించి వివరించారు. భూమిని ఆరోగ్యంగా ఉంచడానికి పచ్చిరొట్ట ఎరువులు వాడాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బుంగా రాజు, రేపాల క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారి నాగు, రైతులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : భూ ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏడీఏ రవి అన్నారు. గురువారం చింతలపాలెంలో రైతు వేదిక వద్ద ప్రపంచ భూ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసారాన్ని కాపాడేందుకు పంట మార్పిడి పాటించాలని, సేంద్రియ ఎరువులు, వాడాలని అన్నారు. కార్యక్రమంలో ఏఓ శశాంక్, ఏఈఓలు సంధ్య, భవాని, భవన్, రైతులు పాల్గొన్నారు.

అభ్యుదయ రైతు రామారావుకు సన్మానం

నడిగూడెం : మండలంలోని రత్నవరం గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న అభ్యుదయ రైతు కన్నెబోయిన రామారావును ప్రపంచ మృత్తిక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జి.అజయ్‌కుమార్, ఏఈఓ పిచ్చయ్య, ఏఎస్ఐ జగన్, తెల్లబల్లి మాజీ ఎంపీటీసీ సభ్యుడు నలమాద నారాయణరావు, రైతులు ఎండీ అఫ్జల్, పోలంపల్లి నాగేశ్వరరావు, ఎడ్ల సత్యం, దున్నా శ్రీను, దున్నా లింగయ్య, సిరి ఫౌండేషన్ ప్రతినిధి గోపి, తదితరులు పాల్గొన్నారు.

మల్లు వెంకటనరసింహారెడ్డికి ఘన నివాళి



హుజూర్‌నగర్ : వెంకటనరసింహారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



కోదాడలో చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

హుజూర్‌నగర్ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు మల్లు వెంకట నరసింహారెడ్డి నిజాయితీ, నిబద్ధత గల గొప్ప నాయకుడని సీపీఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో మల్లు వెంకట నరసింహారెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఇందిరాల త్రివేణి, సీపీఎం జిల్లా, మండల నాయకులు దుగ్గి బ్రహ్మం, పి.హుస్సేన్, మురళి, వీరమల్లు, వీరయ్య, వెంకన్న, శీను, పర్వతాలు, వీరబాబు, వెంకటరెడ్డి, దుగ్గి వేణు, శంబయ్య తదితరులు పాల్గొన్నారు.

వెంకటనరసింహారెడ్డి పోరాటం మరువలేనిది

కోదాడ : భూమి, భుక్తి కోసం ఉమ్మడి నల్గొండ జిల్లాలో మల్లు వెంకట నరసింహారెడ్డి చేసిన పోరాటం మరువలేనిదని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం కోదాడలోని సీపీఎం కార్యాలయంలో వీఎన్ 20వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జుట్టుకొండ బసవయ్య, మిట్టగడుపుల ముత్యాలు, దాసరి శ్రీనివాస్, రెహమాన్, నారదాసు శ్రీనివాస్, సత్తిరెడ్డి, సైదులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయాలు సాధించాలి

గరిడేపల్లి : సాయుధ పోరాట అమరవీరుల ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ఎస్‌కే యాకూబ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మెస్ భవనంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, కమ్యూనిస్టు నాయకుడు మల్లు వెంకటనరసింహారెడ్డి 20వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వేమగాని వెంకటేశ్వర్లు, ఖాదర్, రావులపెంట జానకమ్మ, వెంకటనారాయణ, రాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ శతాబ్ది ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, నాయకులు

చిలుకూరు : నల్లగొండలో ఈ నెల 30వ తేదీన జరిగే సీపీఐ శతాబ్ది ఉత్సావాల్లో భాగంగా నిర్వహించే బహిరంగ సభలో పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు కోరారు. గురువారం చిలుకూరు మండలంలోని బేతవోలు గ్రామంలో పార్టీ శతాబ్ది ఉత్సవాల పోస్టర్ పార్టీ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 26వ తేదీలోపు పార్టీ సభ్యత్వాలను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, నాయకులు రెమిడాల రాజు, తాళ్లూరి రామారావు, పోరండ్ల ఉపేందర్, తాళ్లూరి పెద మల్లయ్య, సాహెబ్ అలీ, చిలువేరు ఆంజనేయులు, మాదరపు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా సర్వే డేటా ఎంట్రీ

నేరేడుచర్ల : పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ శరవేగంగా కొనసాగుతోంది. నేరేడుచర్ల మున్సిపాలిటీలో ఈ నెల 4వ తేదీ వరకు 85.61 శాతం మేరకు పూర్తి కాగా, నేరేడుచర్ల మండలంలో 81.79 శాతం డేటా ఎంట్రీ పూర్తి అయింది. మున్సిపాలిటీలో గల 15 వార్డులలో 5633 కుటుంబాల సమగ్ర సర్వే చేయగా ఇప్పటి వరకు 4873 సర్వే వివరాలను కంప్యూటరీకరణ చేశారు. మండలంలో 13 గ్రామ పంచాయతీల్లో 8853 కుటుంబాలను సర్వే చేయగా ఇప్పటివరకు 7241 కుటుంబాల వివరాలను డేటా ఎంట్రీ పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. డేటా ఎంట్రీని తహసీల్దార్ సైదులు, ఎంపీడీఓ సోము సుందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అశోక్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

హుజూర్‌నగర్ : విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని హెచ్ఎం పీవీ రమణారావు అన్నారు. గురువారం పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో నాసా ప్రాజెక్టుకు సంసిద్ధమవుతున్న విద్యార్థులకు నాసా కిట్లను అందజేసి మాట్లాడారు. ప్రయోగాలు చేయడం వల్ల విషయ పరిజ్ఞానం మెరుగవుతుందని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.